


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 22 జనవరి 2026


# అనుమతుల్లేకుండానే బోర్లు వేస్తున్నారు

గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగమా?

ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖను పక్కన పెట్టి ఏకపక్ష నిర్ణయాలు

నీటి సమస్య లేకున్నా బోర్లు రేపటి ఎండాకాలానికి నిధుల కొరతేనా?

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకపోయినా, సంబంధిత శాఖల అనుమతులు తీసుకోకుండానే గ్రామపంచాయతీ పరిధిలో బోర్లు వేయడం ఆర్డబ్ల్యూఎస్ అధికారులను సంప్రదించకుండానే, గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండానే నూతనంగా ఎన్నికైన పలువురు పాలకవర్గాలు ఏకపక్షంగా బోర్లు వేస్తున్నట్లు సమాచారం.త్రాగునీటి సమస్య ఉన్న చోట ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులను సంప్రదించి, బోర్ పాయింట్ నిర్ధారించుకుని, ఎన్ని ఫీట్లలో నీళ్లు వస్తాయో శాస్త్రీయంగా పరిశీలించి బోర్లు వేయాల్సి ఉండగా, ఈ నిబంధనలను పూర్తిగా



మిగతా 2 లో..

# తమాషాలా.... బుద్ధుండాలి

వైద్యులపై రాష్ట్ర కమిషనర్ అజయ్ కుమార్ అసహనం

హాజరు పట్టికలో 22 మంది హాజరు....

విధుల్లోకి వచ్చింది 5 గురు డాక్టర్ లే

**అందోల్ మేజర్ న్యూస్ :**

డాక్టర్లుగా బాధ్యత లేదా.... ఇంత నిర్లక్ష్యమా... సిగ్గుండాలి కొంచెం అంటూ తెలంగాణ రాష్ట్ర వైద్య విధానా పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ఏరియా 100 పడకల ఆసుపత్రిని



మిగతా 2 లో..

## మెదక్ లో పదో తరగతి మూల్యాంకన

# కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**చేగుంట: మేజర్ న్యూస్::--**

మెదక్ జిల్లా పదో తరగతి పరీక్షల పేపర్ల మూల్యాంకన కేంద్రం మెదక్ లో ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం వడియారం రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ల కౌంటరును మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రారంభించేందుకు వస్తున్నారని తెలుసుకున్న తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి జాల సిద్దు, చేగుంట మండల కార్యవర్గంతో కలిసి ఎంపీ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. మూల్యాంకన కేంద్రం మెదక్ లో లేకపోవడం వల్ల దూర ప్రాంతానికి వెళ్లాల్సి రావడం వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. ఏ జిల్లా మూల్యాంకన కేంద్రం ఆ జిల్లాలోనే ఉంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని వారు ఎంపీగా కి తెలిపారు.



మిగతా 2 లో..

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో

# పురోగతి సాధించాలి

బాధితులకు పరిహారం అందించాలి

కుల నిర్మూలన జరగాలి.

ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ

మిగతా 2 లో..

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోనేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కొల్చారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్, జూలకంటి సంగమేశ్వర్, ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి,ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్, ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను



మిగతా 2 లో..

# ప్రతిపక్ష నాయకులను వేధించటం సబబు కాదు




2 లో..

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి



(మొదటి పేజీ తరువాయి..)

మందిరంలో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. కుల నిర్మూలన జరగాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలని, బాధితులకు సత్వరమే పరిహారం అందించాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్కోర్టును ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతికి చర్యలు చేపడుతున్నట్లు, బాధితులకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ లలో అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని, జనవరి 26వ తేదీన అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఆలస్యమైతుందని, ఎవరైనా బాధితుల పిల్లలు ఉంటే వారికి విద్య, వైద్యం అందించాలని, జిల్లాలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగారావు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి,తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై

(మొదటి పేజీ తరువాయి..)




ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిజం ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారమని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్రను పత్రికలు నిర్వర్తిస్తున్నాయని పేర్కొన్నారు. సూర్య దినపత్రిక నిజాయితీతో, నిర్భయంగా ప్రజల పక్షాన నిలబడి వార్తలను అందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విశేషమైన గుర్తింపును సంపాదించుకుందని ప్రశంసించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తూ, మండల అభివృద్ధికి దోహదపడే విధంగా కథనాలు ప్రచురించడం వల్లే ప్రజల్లో సూర్య పత్రికపై విశ్వాసం పెరిగిందన్నారు. ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్, మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతలతో పాటు మీడియా సహకారం అత్యంత అవసరమని, బాధ్యతాయుతమైన జర్నలిజం వల్ల ప్రజల్లో అవగాహన పెరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్రను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో విజయవంతంగా ముగిసింది. ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్. తోపాటు కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ .జూలకంటి సంగమేశ్వర్ .ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి . కరోబార్ ప్రభాకర్. బిజెపి సీనియర్ నాయకులు చింతల యాదగిరి. డాక్టర్ బాలరాజు. గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు. వనమాల శ్రీధర్. చింతల కృష్ణ .శేకులు. నేరెళ్ల సత్యనారాయణ కమ్మరి దుర్గ పతి. చాకలి శీను . రాజ్యాంగం గారిసురేష్. దేవన్నగారి ప్రశాంత్ .మున్ను .బాబు మియా. లక్ష్మీనారాయణ. మంగలి సిద్దు. లింగోల సంగయ్య. చాకలి ఆగమయ్య. మంగళ కిష్టయ్య. గ్రామ పంచాయతీ సిబ్బంది. వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులను వేధించటం సబబు కాదు

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కి సిట్ విచారణ జరిగిన తీరుకు హరీష్ రావు కి మద్దతుగా జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ నారాయణఖేడ్ లోని పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి విచారణపై మాట్లాడారు. హరీష్ రావు నిప్పు లాంటి వారని ఆయన పారదర్శక పాలన అందించారని ప్రజలకు ఇబ్బంది కలిగించే ఈ సమస్యనైనా ముందుండి తిరుస్తారని అటువంటి ప్రజా నాయకుడి పై ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇలా విచారణ పేరుతో ప్రతిపక్ష నాయకులను వేధించటం సబబు కాదు. మీరు అన్ని జిత్తుల నాటకాలు వేసిన క్లీన్ చిట్ గా వచ్చే నాయకుడు మా హరీష్ అన్న. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా..నీ అవినీతి, దోపిడీపై బీఆర్ఎస్ గొంతులు సింహంలా గర్జిస్తూనే ఉంటాయ్..రాష్ట్ర ప్రజల పక్షాన అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటాం. అని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు గుర్రపు మచ్చేందర్ అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, కంగ్టి మండల పార్టీ అధ్యక్షులు గంగారం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ అమర్య నాయక్, ముత్యాల సాయిలు, ప్రస్తుత సుక్కల్తీర్థ్ సర్పంచ్ నీలేష్, మాజీ సర్పంచ్లు దామరగిద్ద శంకర్, సాధు తండా సంతోష్, నాగూర్ కె ఈరప్ప, పార్టీ సీనియర్ నాయకులు విజయ్ పాటిల్, నాయకులు ఉసిరికేపల్లి వెంకట రావు, మహిపాల్ రెడ్డి, బోరంచ సంగారెడ్డి, శ్రీకాంత్, నరేష్, తుకారాం,పవన్, సందీప్, కార్తీక్, రాజు, హన్మండ్లు, శివాజీ, తదితర నాయకులు, యువత పాల్గొన్నారు.

# అనుమతుల్లేకుండానే బోర్లు వేస్తున్నారు



(మొదటి పేజీ తరువాయి..)

విస్మరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బోర్ ఫెయిల్ అయితే బిల్లులు ఎలా?

బోర్లు ఫెయిల్ అయి నీళ్లు పడకపోతే భూగర్భ జల శాఖ నుంచి 'నీళ్లు పడలేదు' అనే ధృవీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటప్పుడు మాత్రమే ఆర్డబ్ల్యూఎస్ ద్వారా బిల్లులు మంజూరు అవుతాయి. కానీ, ముందస్తు అనుమతులు లేకుండా బోర్లు వేస్తే ఎంబీ రికార్డు చేయడమే కష్టమవుతుందని అధికారులు సూచిస్తున్నారు.

వార్డు సభ్యులకే తెలియని బోర్లు!

కొన్ని గ్రామాల్లో వార్డు సభ్యులకు కూడా సమాచారం ఇవ్వకుండా పాలకవర్గాలే నిర్ణయం తీసుకుని బోర్లు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాకుగా చూపుతూ, ప్రజాప్రయోజనం కంటే వ్యక్తిగత పరపతి కోసమే బోర్లు వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎండాకాలంలో నిధుల కొరత తప్పదా?

ప్రస్తుతం అవసరం లేకుండా గ్రామపంచాయతీ నిధులను ఖర్చు చేస్తే, రానున్న ఎండాకాలంలో త్రాగునీటి సమస్యలు ఎదురైనప్పుడు నిధులు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో పైప్‌లైన్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

సంబంధిత శాఖల అనుమతులతో, వాస్తవ అవసరం ఉన్నప్పుడే బోర్లు వేయాలని, గ్రామపంచాయతీ నిధులను బాధ్యతాయుతంగా వినియోగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# తమాషాలా.... బుద్ధుండాలి

(మొదటి పేజీ తరువాయి..)

అకాస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో 22 మంది డాక్టర్లు ఉండగా కేవలం ఐదు మంది డాక్టర్లు ఉండడం చూసి పై విధంగా స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి పలుమార్లు ఫిర్యాదులు వస్తాయి... ఎందుకిలా చేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి డ్యూటీకి రాకపోవడంతో వైద్యులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తనిఖీ చేసిన సమయంలో ఆర్ ఎం ఓ అశోక్, డ్యూటీ డాక్టర్లు శ్రావణి, సతీష్ కుమార్ గౌడ్ లు మాత్రమే డ్యూటీ లో ఉన్నారు. మిగిలిన 22 మంది సమయానికి రాకపోవడంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారు సమయానికి రాకున్నా వారు వచ్చినట్లు హాజరు పట్టికలో ముందుగానే సంతకాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అందరి సంతకాలు ముందుగా వచ్చిన వైద్యులు ఎలా సంతకాలు పెడతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఇలాగే జరుగుతుందా అంటూ అరా తిశారు. డ్యూటీ రిజిస్టర్ లో ఆబ్సెంట్ వేసి రీమార్క్ లు వ్రాశారు. డ్యూటీకి సరిగ్గా రాని వైద్యులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు అంటూ డాక్టర్లను ఆయన హెచ్చరించారు.

# మెదక్ లో పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఏడాదిలోనే మెదక్ లో మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని వారు ఎంపీ రఘునందన్ రావు ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాసి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, రంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పట్లూరి యాదగిరి, బాలిశెట్టి రేఖ, సుమతి,మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, మండల బాధ్యులు సరస్వతి,రాధా,విజయలత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలంలోని రైతులకు బుధవారం వ్యవసాయ యాంత్రికరణ పథకం లో భాగంగా సబ్సిడీ పైన 50% రాయితీతో ాహీూవీ పథకంలో భాగంగా పనిముట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిర్మల జగ్గారెడ్డి గారు టీజీఐఐసీ చైర్ పర్సన్ మరియు సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి గారు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గారు ,మార్కెట్ కమిటీ చైర్మన్ మస్కు అలవేణి నరసింహారెడ్డి గారు మరియు వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దా చాట్ల సిద్ధన్న మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది. ఈ పంపిణీలో భాగంగా గౌరవ టిజిఐఐసీ చైర్మన్ గారు మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని 50% సబ్సిడీ రాయితీని వినియోగించుకోగలరని రైతులకు తెలుపడం జరిగింది. ఈ పంపిణీలో పవర్ స్ప్రేయర్ లో రోటవేటర్లు కల్టివేటర్లు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.రమేష్ ఏఈఓలు శ్రీదేవి,శిరీష ,మౌనిక, ఉమారాణి ,ప్రకాష్ మరియు ఆంజనేయులు పాల్గొన్నారు

# అందరం రోడ్డు భద్రత నియమాలు పాటించుదాం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ లవ కుమార్ (అరైవ్ ,అలైవ్ ప్రోగ్రాం )రోడ్డు భద్రత మాస ఉత్సవాల లో భాగంగా, ప్రెస్ మీట్ నిర్వహించినారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము, రోడ్డు ప్రమాదాల నివారణ ,ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ,ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి. సీట్ బెల్ట్ వినియోగించాలి .మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపకూడదు. 18 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలకు డ్రైవింగ్ చేయనీయరాదు .లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి అతివేగం వద్దు ప్రాణం ముద్దు. పాదాచారులకు ప్రాధాన్యత ఇవ్వాలి .రోడ్డు భద్రత మన అందరి బాధ్యత .అని ఎస్ ఐ లవ కుమార్ వివరించారు .ఈ కార్యక్రమంలో ఎస్సై లవ కుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి అడిషనల్ కలెక్టర్ మాధురి



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

భూభారతికి ప్రాధాన్యతనిచ్చి పెండింగ్?లో ఉన్న అన్ని భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ మాధురి తహసిల్దార్లకు సూచించారు.బుధవారం కలెక్టరేట్?లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో భూభారతి దరఖాస్తుల పురోగతి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ లో భాగంగా చేపట్టిన ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరగకుండా రోజువారీ లక్ష్యాలను నిర్ధారించుకొని పనులు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్?లో ఉన్న దరఖాస్తులపై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై మండలాల వారీగా ప్రతిరోజూ సమీక్షించి నివేదికలు అందించాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో ప్రక్రియను పూర్తిచేయాలని అన్నారు.అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఈఆర్?వో వారీగా రోజువారీ పురోగతి నివేదికలు సేకరించి క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. ఎలాంటి జాప్యం జరగకుండా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్?లో అడిషనల్ కలెక్టర్ పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# పొజిషన్లో ఉన్నవారికి పట్టాలు మంజూరు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు. సిపిఐ ధర్నా

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**




సదాశివపేట గత ఏడేళ్ల నుంచి సిద్దాపూర్ కాలనీ సర్వేనెంబర్ 260 లో పొజిషన్లో ఉన్న నిరుపేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఈరోజు ధర్నా నిర్వహించడం జరిగింది. దర్న అనంతరం తహసిల్దార్ బాల్ రాజ్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ గత ఏడేండ్ల క్రితం పూరి గుడిసెలు వేసుకొని చలికి ఎండకు వానకు నానుకుంటూ అక్కడ నివసిస్తున్న పేదవారికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరీ చేయాలని గతంలో అనేక దఫాలుగా అర్జీలు పెట్టుకున్నప్పటికీ పట్టాలు మంజూరీ కాలేదు ఇదిగో అదిగో అంటూ ఏడు సంవత్సరాల కాలం గడసి నప్పటికీ గత ప్రభుత్వాశీ పేదలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా అర్హులైన పేదవారికి పొజిషన్. పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేస్తుశీది ఇక ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షఫీ సాదిక్ అలీ వెంకట్ ఎం డి ముస్తఫా పూలమ్మ దేవి బాయ్ బి పాషా సిపిఐ మునిపల్లి మండల కార్యదర్శి ఎం గంగమ్మ .రాజమణి. యాకూబ్ అలీ .శివలీల తదితరులు పాల్గొన్నారు

# మార్కండేయ స్వామి జయంతోత్సవ వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట పట్టణంలోని ఈశ్వర మార్కండేయ స్వామి దేవస్థానం నందు నెలకొనియున్న మార్కండేయ స్వామి జయంతోత్సవ వేడుకలు ఆలయ కమిటి చైర్మన్ వెంకన్న బాబు (లడ్డు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత పాల్గొని మార్కండేయ స్వామికి ప్రతేక అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే 5:00 గంటలకు స్వామి వారికి మేలుకొలుపు,అభిషేకం, ప్రతేక అలంకరణ నిర్వహించారు. తదుపరి భక్తులందరి సమక్షంలో శ్రీ మార్కండేయ స్వామికి తొట్టెల కార్యక్రమాన్ని నిర్వహించి నామకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నాలుగు గల్లీల నుండి కళశాల ఊరేగింపు నిర్వహించి మార్కండేయునికి సమర్పించారు.దైవజ్ఞ సమానులు శ్రీశ్రీశ్రీ శ్రీనివాస శర్మ గారిచే శ్రీ మార్కండేయ చరిత్ర పురాణం నిర్వహించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంకాలం మహిళలందరికి ముగ్గుల పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయకమిటీ డైరెక్టర్లు పి. మాణిక్యం, మాలె అనిత, మాదాసు రామ క్రిష్ణ, నాయకులు సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిర్రు, మాజీ కౌన్సిలర్స్ పిల్లోడి విశ్వనాథం, రాయిపాడ్ రమేష్, శంకర్ గౌడ్, నాగరాజ్ గౌడ్ కార్యకర్తలు కొంగరి ప్రభు,నెల్లి క్రిష్ణ, నాగారం పెంటయ్య, చిల్వేరి వెంకన్న, మ్యాకల జనార్ధన్, సంగన్న, బాగప్ప, రుమాండ్ల జగదీష్, శ్రీరామ్ శ్రీశైలం, సంకూరి శివ,పండల జగన్నాథం, చీకుర్తి అంబయ్య, పండల జగదీశ్వర్ పంతులు, మరియు పి. యం. ఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, నరేష్, అఖిల్, అనిల్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎస్ఐఎస్ఎఫ్ 2026కు

# విద్యార్థుల భారీ సందడి





**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీఈఆర్టీ, వీఐటీఎం బెంగళూరు సంయుక్తంగా నిర్వహిస్తున్న దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శన 2026 (సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026) ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూర్?లోని గౌడియం స్కూల్ క్యాంపస్?లో ఘనంగా కొనసాగుతోంది. ఈ విజ్ఞాన ప్రదర్శన 19-01-2026న ప్రారంభమై 23-01-2026తో ముగియనుంది. విజ్ఞాన ప్రదర్శన మూడో రోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిరంతర సందర్శనలతో ఉత్సాహభరితంగా కొనసాగింది.

విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనల్లోని వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ, ఇంటరాక్టివ్ సెషన్లలో చురుకుగా పాల్గొంటూ కనిపించారు. దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ మార్గదర్శక ఉపాధ్యాయులతో కలిసి ఈ విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొని, తమ వినూత్న ప్రాజెక్టులు, ఆలోచనలను ప్రదర్శించారు. స్మార్ట్ దోమల నివారణ జాలం, ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం (ఆంధ్రప్రదేశ్), సెన్సార్ల సహాయంతో నడుస్తున్న బస్సుల్లో అగ్ని ప్రమాదాలను నివారించే విధానం, పాఠశాల స్థాయిలో వ్యర్థాల నిర్వహణ వంటి అనేక అద్భుతమైన విజ్ఞాన ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలు విద్యార్థుల లోతైన శాస్త్రీయ అవగాహనను, వాటిని వాస్తవ జీవిత సమస్యల పరిష్కారానికి వినియోగించే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఒక సందర్శక ఉపాధ్యాయుడు తెలిపారు. ప్రదర్శిత ప్రాజెక్టులను నిపుణులైన న్యాయనిర్ణేతలు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం మూల్యాంకనం చేశారు. మూడో రోజు నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు విజ్ఞాన ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ రోజున తల్లిదండ్రుల సైతం చురుకైన భాగస్వామ్యం కనిపించడంతో, ఈ కార్యక్రమం అందరికీ అనుభవాత్మకమైన అభ్యాస వేదికగా మారింది. ఎస్?ఐఎస్?ఎఫ్--2026 మూడో రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 7 జిల్లాల నుంచి 187 పాఠశాలలకు చెందిన సుమారు 10,173 మంది విద్యార్థులు ఈ విజ్ఞాన ప్రదర్శనను సందర్శించినట్లు అంచనా. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, వినూత్న ఆలోచనలు మరియు అనుభవాత్మక అభ్యాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

## కొత్త రేషన్ షాప్ మంజూరు చేయాలి

**జిల్లా సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతి పత్రం**



**నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మరో కొత్త రేషన్ షాప్ మంజూరు చేయాలని మంగళవారం సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతి పత్రం అందజేసిన స్థానిక సర్పంచ్ తనయుడు శ్రీకాంత్ ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకుంటామని గ్రామంలో ప్రజలకు ఒకటి రేషన్ షాప్ ఉండడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని మరో రేషన్ షాపు మంజూరు చేయాలని అలానే వీధి స్తంభాలు గ్రామంలో 12 ఇనుప స్తంభాలు ఉండడం వల్ల వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలు అమర్చాలని గ్రామంలో కరెంటు తక్కువ వోల్టేజ్ డిమ్ముగా రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టి 100 కేవి ట్రాన్స్ఫారం తొందరగా పెట్టాలని నారాయణఖేడ్ డివిజన్ అధికారి నాగిరెడ్డి ఏఈ శృతికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మార్కండేయస్వామి జయంతి ఉత్సవాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మార్కండేయ జయంతి మహోత్సవశీ పురస్కరించుకొని సంగారెడ్డి పద్మశాలి సంఘం భవనంలో బుధవారం మార్కండేయ స్వామి యొక్క పూజ, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శ్రీ గందెమల్లె రాజు , సంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొలిపాక విక్రమాదిత్య ,ప్రధాన కార్యదర్శి సుప్పాల శ్రీనివాస్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు తౌటి భగవాన్దాస్, ప్రధాన కార్యదర్శి చిట్యాల విశ్వనాథం, కోశాధికారి గుజ్జరి రుక్కయ్య, సంగారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మార్కండేయ ఉపాధ్యక్షులు చేవెళ్ల జ్ఞానేశ్వర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు శ్రీరామ్ వెంకట్, ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలడుగు భారతి, ప్రధాన కార్యదర్శి సుప్పాల సంగీత, పట్టణ మహిళా ఉపాధ్యక్షులు పంతులు ఇందిరా,తౌటీ మహేశ్వరి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని మార్కండేయుని కృపకు పాత్రులు కావడం జరిగింది.

## సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ 31.70 కోట్ల తో అభివృద్ధి పనులు

**13 వార్డు ల్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి మున్సిపాలిటీ లో 31.70 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధి లోని 13 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఆమె కొబ్బరి కాయ కొట్టి లాంఛనంగా శంకుస్థాపన చేశారు. రూ.31.70 కోట్ల HMDA, UIDF నిధుల తో సంగారెడ్డి మున్సిపాలిటీ లో పలు వార్డుల్లో సిసి రోడ్లు , డ్రైన్ లతో పాటు 3 కోట్ల రూపాయల తో రాజీవ్ పార్క్ సుందరీకరణ, 2 కోట్లతో రాజంపేట నుండి ఈద్గా వరకు ఫిల్టర్ బెడ్ రోడ్ నిర్మాణానికి ఈ రోజు శంఖుస్థాపన లు చేశారు. ఈ కార్యక్రమం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోంగుల రవి, అశోక్ రెడ్డి, కూన సంతోష్, షఫీ హఫీజ్, కిరణ్ గౌడ్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్ ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో జిల్లా పరిశీలన బృందం తనిఖీ

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు జిల్లా పరిశీలన బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ జి.ప్రదీప్ కుమార్, యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన ఎఫ్.ఎల్.ఎన్ అమలు తీరు మరియు విద్యార్థుల ప్రగతి నమోదు, 3వ తరగతి ఎఫ్, ఎల్, ఎస్ మొదటి మాక్ టెస్ట్ నిర్వహణ ప్రగతి ఏ విధంగా ఉందో పరిశీలించి, హ్యాండ్ బుక్ ఉపయోగిస్తూ బోధించాలని తగు సూచనలు సలహాలు అందజేయడం జరిగింది. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి జిల్లా పరిశీలన బృందం సంతృప్తి వ్యక్తం పరచడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# అత్యున్నత స్థాయి వైద్యం యశోద హాస్పిటల్ సొంతం

## యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ రామన్ కోలా




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ స్థాయి ట్రాన్స్ ప్లాంట్ కేర్,ఎయిర్ అంబులెన్స్ సేవలతో భారతదేశంలోని ఏకైక ప్లాటినం-సర్టిఫైడ్ సెంటర్గా నిలిచిన హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ అనియశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ రామన్ కోలా అన్నారు.బుధవారం నాడు సంగారెడ్డి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూయశోద హాస్పిటల్స్ హైదరాబాద్, ఇ సి ఎం ఓ ప్రమాణాలకు గ్లోబల్ స్టాండర్డ్స్ కలిగిన ఎక్స్ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ( ఇ యల్ యస్ ఓ ) ద్వారా లైఫ్ సపోర్ట్లో ఎక్సలెన్స్ కోసం అత్యున్నత స్థాయి ప్లాటీనం అవార్డును అందుకున్నందుకు గర్వంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ద్వారా యశోద హాస్పిటల్స్ భారతదేశంలోని ఏకైక ప్లాటినం-సర్టిఫైడ్ ఈసీఎం ఓ సెంటర్ నిలిచింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత స్థాయి ఎక్స్ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్టును అందించే ఉన్నత స్థాయి కేంద్రాలలో ఒకటిగా నిలిచిందనారు.ప్లాటినం-సర్టిఫైడ్ ఈసీఎం ఓ సెంటర్గా, యశోద హాస్పిటల్స్ వి ఏ, వి వి, ఇ సి పి ఆర్, ఆవేక్ ఈసీఎం ఓ,కాంప్లెక్స్ మల్టీ-ఆర్గాన్ సపోర్ట్తో సహా సమగ్ర ఈసీఎం ఓ సేవలను అందిస్తుంది. దీనికి అత్యంత అనుభవజ్ఞులైన ఇంటెన్సివిస్టు, కార్డియోథొరాసిక్ సర్జన్లు, పెర్ఫ్యూషనిస్టులు, ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్లు మరియు స్పెషలైజ్డ్ ఐసీయూ నర్సుల బృందం మద్దతు ఇస్తుందని అన్నరు. అత్యాధునిక పర్యవేక్షణ, బలమైన ఇన్ఫెక్షన్- నియంత్రణ పద్ధతులు మరియు అంతర్జాతీయ మార్గదర్శకాలకు ఆధారంగా ప్రోటోకాలతో కూడిన 24ఐ7 అధునాతన క్రిటికల్ కేర్ యూనిట్లు వున్నాయి అని తెలిపారు. ప్రముఖ ప్రపంచ కేంద్రాలతో పోల్చదగిన ఫలితాలతో కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తులు మరియు ఎముక మజ్జ మార్పిడితో సహా సమగ్ర మార్పిడి సేవలు. అవయవ మార్పిడి మరియు పునరుద్ధరణకు వారధిగా ఈసీఎం ఓ, ఎండ్- స్టేజ్ కార్డియాక్ లేదా రెస్పిరేటరీ ఫెయిల్యూర్ ఉన్న పేషెంట్లకు ప్రాణాలను రక్షించే మద్దతును అందిస్తుందని తెలిపారు.

# ఆర్ఆర్ఆర్ పేరుతో రైతుల భూముల న్యాయం ఎక్కడ

## బహిరంగ మార్కెట్ వేల్యూ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ట్రిపుల్ ఆర్ (===) రహదారి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణలో కొనసాగుతున్న జాప్యం గిర్మాపూర్ గ్రామస్తుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఆర్ఆర్ఆర్ రోడ్డులో భాగంగా పోతున్న తమ వ్యవసాయ భూములు, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు కలెక్టర్, ఆర్డీఓలను కలిసి ప్రత్యక్షంగా వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకోకుండా తక్కువ పరిహారం నిర్ణయించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూములే జీవనాధారంగా ఉన్న తమకు సరైన పరిహారం లేకుండా భూసేకరణ చేపడితే కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్?ఆర్?ఆర్ ప్రాజెక్టులో రైతులకు అన్యాయం జరగకూడదని, భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల నుంచి స్పష్టమైన హామీ రాకపోతే ఉద్యమానికి దిగుతామని సర్పంచ్ మహేష్ కుమార్ యాదవ సంఘం నాయకులు రాము గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీ వసంత పంచమి మహోత్సవ విజయవంతానికి ఏర్పాట్లు పూర్తి

## - క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి

**గజ్వేల్, మేజర్ న్యూస్**



తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీ విద్యా సరస్వతి క్షేత్రంలో ఈనెల 23వ తేదీన జరగనున్న శ్రీ వసంత పంచమి (శ్రీ పంచమి) మహోత్సవ విజయవంతానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి తెలిపారు. కంచి పీఠాధిపతి, జగద్గురువులు, శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారి సంపూర్ణ ఆశీస్సులతో ముందుకెళ్తుండగా, శ్రీ పుష్పగిరి పీఠాధిపతి, పరివ్రాజకాచార్యులు, జగద్గురువులు శ్రీ విద్యాశంకర భారతి తీర్థ స్వామీజీ కరకమలములచే శుక్రవారం తెల్లవారు జామున శ్రీ వసంత పంచమి మహోత్సవానికి అంకురార్పణ జరగనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేష పంచామృతాభిషేకం, గణపతి పూజ, చండీ హోమం, ప్రత్యేక పూజలు, అమ్మవారి పల్లకి సేవ, లక్ష పుష్పార్చన, చెప్పన్ బోగ్ నివేదన, శ్రీ విద్యాజ్యోతి దివ్య దర్శనం, శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ చేతుల మీదుగా శ్రీ శారద స్మార్త వేద విద్యాలయ విద్యార్థులకు జయ పట్టా ప్రధానం తదితర కార్యక్రమాలు ఉంటాయని సిద్ధాంతి చంద్రశేఖర శర్మ స్పష్టం చేశారు. ఈ మహోత్సవానికి 50 వేలకు పైగా భక్తులు హాజరుకానుశీడగా, వేల సంఖ్యలో అక్షర స్వీకారాలు జరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు పూర్తి చేసినట్లు వివరించారు.

# పగుళ్లతో కూలిపోవడానికి సిద్ధంగా త్రాగునీటి ట్యాంక్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



మండల పరిధిలోని గారకుర్తి గ్రామంలో త్రాగునీటి వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. ట్యాంక్?కు పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ నిండిన సమయంలో తమ ఇళ్లపై నీళ్లు పడుతూ నష్టం కలుగుతుందని, తమ ఇళ్లకు ముప్పు ఏర్పడుతుందని చుట్టుపక్కల నివసించే ప్రజలు భ ́ య ం (భ ా ం త ం ల క ం గురవుతున్నారు. వెంటనే ప్రమాదకర స్థితిలో ఉన్న ఈ ట్యాంక్?ను తొలగించి, కొత్త ట్యాంక్ నిర్మించాలని గ్రామపంచాయతీ పాలకులు, సంబంధిత అధికారులకు గౌడి చర్ల జైపాల్ గ్రామస్తులు విన్నవించారు

# పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 20 26 క్యాలెండర్ ను,ఎంపీడీవో ఎం సాయి తరుణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించినారు.ఎంపీడీవో ఎం సాయి తరుణ్ మాట్లాడుతూ! క్యాలెండర్ అనేది దైనందిన జీవితంలో ఒక భాగము. క్యాలెండర్ తో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం సాయి తరుణ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షల్లో దూళ్మిట్ట విద్యార్థుల ప్రతిభ.....

**మద్దూర్/దూళ్మిట్ట మేజర్ న్యూస్...**

తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల సిద్దిపేట జిల్లా పోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షల్లో దూళ్మిట్ట పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులైన మొదటి స్థానం బత్తిని వర్షిని, రెండవ స్థానం పోతరాజు హారిక, మూడవ స్థానం తుషాలపురం రమ్య, లకు మండల విద్యాశాఖ అధికారి మీనాంజనేయులు చేతుల మీదుగా పాఠశాలలో సర్టిఫికెట్లతోపాటు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల వల్ల పోటీ తత్వం అలవర్చుకుంటుందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో దూళ్మిట్ట మండల విద్యార్థులే ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుపొంది రాష్ట్రస్థాయిలో పాఠశాలకు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పోరం మండల కన్వీనర్ సుద్దాల రంజిత్ కుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి కిష్టయ్య, సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రామచంద్రం, మల్లయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ దేశ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తరచుగా వివిధ ప్రతిభా పరీక్షలను రాసేందుకు ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ , మోడల్ స్కూల్ విభాగాలలో సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష జరిగింది. ఈ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలా విభాగంలో వి.అక్షయ (జడ్పీహెచవతీతీచస్ నంగునూరు) మొదటి స్థానం, వి.అక్షయ (జడ్పీహెచవతీతీచస్ నర్మెట) రెండవ స్థానం, మోడల్ స్కూల్ విభాగంలో ఎస్.వెన్నెల (టీజీ ఎంఎస్ అక్కెనపల్లి) మొదటి స్థానం, టి. శ్రీకృష్ణ (టీజీఎంఎస్ అక్కెనపల్లి)రెండవ స్థానం, కేజీబీవీ విభాగంలో ఎం.గాయత్రి (కేజీబీవీ నర్మెట) మొదటి స్థానం, కె.సాహితి (కేజీబీవీ నర్మెట్ట) రెండవ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులు ఫిబ్రవరి 2న జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని నిర్వాహకులు జిల్లా ఆర్థిక కార్యదర్శి వై రాంగోపాల్ రెడ్డి, నంగునూరు మండల బాధ్యులు దీకొండ గోవర్ధన్ తెలిపారు. విజేతలకు కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి, తదితరులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బుడు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి రవి, బీరకాయల తిరుపతి, దుద్దెడ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

## సిపిఎం నాయకుల డిమాండ్.....

**మద్దూర్ మేజర్ న్యూస్...**



మద్దూర్ ఉమ్మడి మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని చేసిన పోరాటాల కు సిపిఎం నాయకులు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం నాయకులు పై 2017 అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు తమపై నమోదు చేయించిన కేసులపై బుధవారం చేర్యాల కోర్టుకు హాజరు కావడం జరిగిందని తెలిపారు. 2017 ఆగస్టులో మద్దూర్ మండల కేంద్రం నుండి సలాకాపూర్, నర్సాయపల్లి, రేబర్తి నుండి వంగపల్లి కి, రేబర్తి నుండి జెల్లా గూడెం కు, మర్మాముల నుండి లద్నూర్, వరకు బైరాన్ పల్లి నుండి దూల్మిట్టకు, దూల్మిట్ట నుండి తోర్నాల కు, గ్రామాల మధ్య బిటి రోడ్లు వేయాలని, లద్నూర్ రిజర్వాయర్ లోకి నీళు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని, పిట్టల గూడానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, లింగాపూర్ దూల్మిట్ట గ్రామాల్లో చెక్ డ్యామ్ ల మరమ్మత్తులు చేపట్టాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని, మోడల్ స్కూల్లో మూత్రశాలలు, వంటగది నిర్మించాలని, మండలంలో అర్హులైన పేదలకు పెన్షన్లు, ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని ముట్టడించడం జరిగిందన్నారు. అప్పుడున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సమస్యలను పరిష్కరించకపోగా తమపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం జరిగిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అవినీతి అక్రమార్కులకు కొమ్ముకాస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని అక్రమ కేసులతో ఉద్యమాలు పోరాటాలను ఆపలేరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చేర్యాల కోర్టుకు హాజరైన వారిలో సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి చుంచు విజేందర్, సుంకోజు లక్ష్మణ్, బేజాడి మల్లారెడ్డి, దొంతి రాజిరెడ్డి, దొంతి బుచ్చిరెడ్డి, గద్దల మహేందర్, అల్ల పరిపూర్ణం, పోతుగంటి సిద్ధులు, కింగర్ల రవి, తదితరులు హాజరయ్యారు.

# పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా వుండాలి

## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది రాజు



**తొగుట:**

మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో తెలంగాణ కేసరి క్యాలెండర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఓలపు నారాయణ,మండల ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, వార్డు సభ్యులు కల్లేపు భాను,రిపోర్టర్ వడ్డే నందు నాయకులు కళ్ళేపు నరేష్,గంగోళ్ల ప్రశాంత్, సుతారి ఆంజనేయులు,వడ్డే శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



నంగునూరు ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్టీయూ ఉపాధ్యాయ క్యాలెండర్ ను మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు కట్ట బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడు నాగార్జున రెడ్డి, ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరు నర్సింలు, ఉపాధ్యాయులు రాజమౌళి, రాంగోపాల్ రెడ్డి, శశికళ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాణికి డాక్టరేట్

**సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:**



శ్రీకృపా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్?లో అసిస్టెంట్ ప్రొఫెసర్?గా పనిచేస్తున్న సిద్దిపేట కు చెందిన బి. నాగరాణి గీతం యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. గీతం విశ్వవిద్యాలయానికి చెందిన డా. జి.వి. రాధా మార్గదర్శకత్వంలో ఆమె పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.వై. మంజునాథ్, యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులు బి. నాగరాణి ని అభినందించారు. ఆమె సాధించిన ఈ ఘనత సంస్థ ప్రతిష్టను మరింత పెంచిందని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి ఫార్మాస్యూటికల్ విద్యా రంగానికి విశేష సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

# వెలికట్టలో నూతన పాలక వర్గం మొదటి గ్రామసభ

**కొండపాక, మేజర్ న్యూస్ :**

గ్రామ ప్రజల సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని, గ్రామ సభ తీర్మానంతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని వెలికట్ట గ్రామ సర్పంచ్ బూర్గుల మానస సురేందర్రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామపంచాయతీలో బుధవారం నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో మొదటి గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ పొలాలకు వెళ్ళే మార్గంలో ఎనచవతీతీచరచవతీతీచజీఎస్ పథకంలో భాగంగా రోడ్లు వేయడానికి రైతులు అంగీకారం తెలపడంతో రోడ్ల కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. రైతుల కోసం శాశ్వత వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని, గ్రామంలోని కోను కార్పస్ మొక్కలను తొలగించాలని గ్రామస్తులు కోరగా పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదని, ప్రభుత్వ భూముల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామకంఠం పరిధిలో ఏవైనా నిర్మాణాలు జరిగితే గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పర్షరాములు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి నర్సింలు, ఏ ఈ ఓ రమ్యశ్రీ, విద్యుత్తు లైన్మెన్ నాగరాజు, నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, అంగన్వాడి టీచర్లు పద్మ , విజయలక్ష్మి, ఆశ వర్కర్ చంద్రకళ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిన్నారంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన బాకీ కార్డుల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల సమన్వయకర్త సాయిరాం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా వేడెక్కింది. మున్సిపల్ ఎన్నికల బీఆరచవతీతీచస్ ఇన్చార్జ్ సాయిరాం ఓటర్లకు 'కాంగ్రెస్ హామీ ఇచ్చిన బాకీ కార్డులను' పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి గత ఎన్నికలవేళ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం బాకీ పడ్డ మొత్తంపై ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో జిన్నారంపై గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్ , స్థానిక నాయకులు శివారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , రమేష్ , ప్రభాకర్ రెడ్డి, తదితర కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**



కౌడిపల్లి మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి మార్కండేయ మహర్షి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పిస్కే నర్సింలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే స్ఫూర్తితో మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. మండల కేంద్రంలో నూతనంగా మార్కండేయ మహర్షి ఆలయం నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ నిర్మాణం అయ్యేంత వరకు కులభాందవులు అందరం కలిసి పనిచేసి ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేద్దామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా ఉపాధ్యక్షులు శెట్టయ్య, సంఘం సభ్యులు పోల నవీన్ కుమార్, బొడ్డు పెంటయ్య, పోల పురుషోత్తం, తిరుమలేష్, శ్రీనివాస్, కృష్ణ, పద్మ దుర్గయ్య, డా. శ్రీనివాస్, డా. రవి, పోల లక్ష్మణ్, మంత్రి ఆంజనేయులు, మంత్రి యాదగిరి, వెంకటేశం, సగ్గం భిమేశ్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

## గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి..

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని? వార్డులలో మాజీ ఎమ్మెల్యే తిరుగుతూ మున్సిపల్ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలుచుకొని మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. బుధవారం తూప్రాన్ లో గడపగడపకు కాంగ్రెస్ ఇంటింటికి కాంగ్రెస్ అనే నినాదంతో తూప్రాన్ లోని 16 వార్డులలో జిల్లా అధ్యక్షురాలు అన్నారెడ్డి నర్సారెడ్డి రాష్ట్ర నాయకులు ఎలక్షన్ రెడ్డి తో సహా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మ3 4 5 6 12 13 14 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో డీజే సౌండ్లతో భారీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు మామిండ్ల కృష్ణ, కొడిప్యాక నారాయణ గుప్తా ,దుర్గం నాగేష్ దీపక్ రెడ్డి చిన్న నాగరాజుగౌడ్,పెంట గౌడ్ ,కృష్ణశ్రీనివాస్ యాదవ్ నందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ జయంతి వేడుకలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి మార్కండేయ మహర్షి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజించుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఇదే స్ఫూర్తితో మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్, వార్డు సభ్యులు సామల సవిత మహేష్,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు ప్రకాశం, అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, కోశాధికారి నరేష్, సంఘ సభ్యులు రమేష్, శివప్రసాద్,నారాయణ, లక్ష్మీనారాయణ,నాగరాజు, గుండు శ్రీకాంత్, గుజ్జ నవీన్, యాదగిరి, పృధ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న జంగంపేట, గడ్డపోతారం మాజీ ఉపసర్పంచులు



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం,గడ్డపోతారం మున్సిపాలిటీలోని మాజీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ ఎన్నికలవేళ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జంగంపేట మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, గడ్డపోతారం మాజీ ఉపసర్పంచ్ బైండ్ల లక్ష్మయ్య, గ్రామ టిఆరచవతీతీచస్ పార్టీ ఉపాధ్యక్షుడు బైండ్ల యాదగిరి, ఆయన సతీమణి తదితరులు బుధవారం పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి రాకను స్వాగతిస్తూ కాటా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కాటా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయమన్నారు. పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ జానాబాయి , మాజీ సర్పంచ్ , అశోక్ , నాయకులు శ్రీనివాస్ సంధ్య , ఇంద్రసేన , అర్జున్ , సాయి వర్మ , సందీప్ , రాములు , ఉపేందర్ , కృష్ణమోహన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం

**సదాశివపేట మేజర్ న్యూస్**



సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్‌పర్సన్ మస్కు అలవేణి అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన ఉదయం 11.30 గంటలకు కమిటీ సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్‌గా నియమించినందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావుకు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.కాటన్ మార్కెటింగ్ సీజన్ 2025–26లో భాగంగా 5,459 మంది రైతుల నుంచి 90,621.15 క్వింటాళ్ల పత్తిని సి.సి.ఐ ద్వారా రూ.71.93 కోట్లకు పైగా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అలవేణి మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.వైస్ చైర్మన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# తూప్రాన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గంగ రాజు

**తూప్రాన్ ;మేజర్ న్యూస్**

తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాధ్యతలు స్వీకరించాను. తూప్రాన్ పోలీస్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం నా ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాను. ఈ ప్రాంతంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేస్తున్నాను. రోడ్డు ప్రమాదాల నివారణ, ఆస్తి నేరాల నియంత్రణ, మహిళలు మరియు బలహీన వర్గాల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాము. రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించడానికి ప్రజల సహకారం అత్యంత అవసరం. పోలీస్ శాఖకు టూప్రాన్ ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరుతున్నాను.

# సమ్మక్క- సారలమ్మ మండమెలిగే పండుగ....





**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని కూటిగల్ గ్రామంలో బుధవారం సమ్మక్క సారలమ్మ మండమెలిగే పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ పూజారులకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. కోయ పూజారులు వడ్డే పూజారులకు వడి బియ్యం పోశారు. సమ్మక్క సారలమ్మ పూజ సామాగ్రిని స్థానిక గ్రామపంచాయతీలో భద్రపరిచారు. జాతర ప్రాంగణంలో రాత్రి వాకిలి దావరా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండమెలిగే పండుగతో సమ్మక్క సారలమ్మ జాతరకు శ్రీకారం చుట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటుగా జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు జాతర కమిటీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేస్తుంది. జాతరను విజయవంతం చేయాలని విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలకు ముఖద్వారాలకు రంగులు వేస్తున్నారు. జాతర జరిగే పరిసరాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుభ్రం చేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సదుపాయంతో పాటు స్నానాలు చేసేందుకు వీలుగా తాత్కాలిక స్నానపు గదులను ఏర్పాటు చేస్తున్నారు. జాతర ఏర్పాట్లను కూటిగల్, రెడ్యా నాయక్ తండ సర్పంచులు దాసారం బాలకృష్ణ, ధరావత్ రూపేష్ లు, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జాతరను విజయవంతం చేయాలని సర్పంచులు కోరారు.

# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

- కవితను వేధించిన నేతలకు తగిన బుద్ధి చెప్తాశీ
- బిఆరచవతీతీచస్ ప్రభుత్వ అవినీతిపై దర్యాప్తు జరపాలి
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల చైతన్యం తమ లక్ష్యం
- జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



**గజ్వేల్ మేజర్ న్యూస్**

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను వేధించిన ప్రతి ఒక్కరికీ తగిన బుద్ధి చెప్తామని, అలాగే ఇందుకు సహకరించిన నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను చైతన్యం చేస్తూ వారికి జరుగుతున్న అన్యాయాలను వివరిస్తామని తెలిపారు. చీకటి ఒప్పందాలతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ బిజెపి బిఆరచవతీతీచస్ పార్టీలను కనుమరుగు చేయడమే తమ లక్ష్యం కాగా, త్వరలోనే పార్టీ స్థాపనతో సత్తా చాటుతామని చెప్పారు. కాంగ్రెస్, బిఆరచవతీతీచస్, బిజెపిలకు దీటుగా జాగృతి ఎదుగుతున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు జరపాలని, అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్ చేశారు. ప్రతి శాఖలో అవినీతి చోటు చేసుకోగా, ఒక్కొక్కటిగా బయటపడుతున్నప్పటికీ చీకటి ఒప్పందంతో బిఆరచవతీతీచస్ నేతలను సీఎం రేవంత్ రెడ్డి కాపాడుతున్నట్లు తెలిపారు. గత పదేళ్ల బిఆరచవతీతీచస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి లక్షల కోట్లను దారి మళ్లించగా, ఆ డబ్బుతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వివరించారు.

# మద్దూర్,దూళ్మిట్టలో సీఎం కప్ క్రీడలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూర్ దూళ్మిట్ట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గ్రామ సర్పంచ్ లు దామెర మల్లేశం, గునుకుల లీల జగన్మోహన్ రెడ్డి, ల ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్థాయి సీఎం కప్ 2026 క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, జిల్లా డివైఎసచవతీతీచ జంగపల్లి వెంకట నరసయ్య, మద్దూర్ తహసిల్దార్ ఏజి రహీం, దూళ్మిట్ట ఇంచార్జ్ తహసిల్దార్ పహీముద్దీన్, ఎంపీడీవోలు సోమిశెట్టి రామ్మోహన్, వీర రాజు, పాఠశాల ప్రిన్సిపల్ లు నరేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఎంపీ ఓ లు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, మద్దూర్ గ్రామ ఉపసర్పంచ్ షకిల్ అహ్మద్, ఆదర్శ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు పంపిణీ చేసిన కర్ణంపల్లి రమేష్ పర్శ గౌడ్....



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట లో హార్హులైన మహిళలకు ఇందిరా మహిళాలకు చీరల పంపిణీ చేసిన కర్ణం పల్లి రమేష్ గౌడ్ పర్షగౌడ్. ఈ సందర్భంగా రమేష్ పర్శ గౌడ్ లు మాట్లాడుతూ.ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టంచేశారన్నారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారనని తెలిపారన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సాగుతుందన్నారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ప్రకటించారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. దుబ్బాక మున్సిపాలిటీ లో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ..

**శ్రీ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజానిర్వహించిన.. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...**



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ మార్కండేయ జయంతి వేడుకలను బుధవారం రోజున పద్మశాలి సమాజ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య పాల్గొని శ్రీ మార్కండేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ మార్కండేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.పద్మశాలి సమాజ కుల సభ్యులు నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ను పద్మశాలి సమాజ సభ్యులు శాలువ సీల్డ్ తో సన్మానం చేశారు.



# యువత క్రీడలల్లో ప్రత్యేకతను చాటుకోవాలి:

## మ్యాచ్ ప్రైజ్ మనీ 30 వేలు అందించిన సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని)



**కొల్చారంసూర్య మేజర్ న్యూస్:**

మెదక్ జిల్లా కొల్చారం మండలం యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలల్లో రాణించాలని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. బుధవారం అప్పాజీపల్లి యువకులు తొలిసారి ప్రారంభించిన ప్రేమియర్ లీగ్ సీజన్ 1 లో విజేతలైన సన్ రైస్ టీమ్ కు మ్యాచ్ ప్రైజ్ మనీ 30,000 సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ) అందజేశారు. ఉపసర్పంచ్ చెలం నర్సింలు 6 వేలు, కొంగోటి వీరేషం 6 వేలు,వార్డ్ సభ్యులు సదాల నర్సింలు మన అఫ్ ది మ్యాచ్ ప్రైజెస్, వార్డ్ మెంబెర్ మానేపల్లి సావిత్రి 5 వేలు అందించారు. ఈ సందర్బంగా సర్పంచ్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు తమ ప్రతిభను చాటి మండల జిల్లా స్థాయిలో క్రీడలల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలన్నారు. యువకులకు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రీడలకు సంబందించిన స్థలాన్ని గుర్తించిన చదును చేయడతో పాటు అవసరమైన క్రీడా సామాగ్రిని సమాకుర్చుతానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అనునిత్యం దగ్గరుండి విజయవంతం చేసిన చింతల సురేందర్, ఏగొండ, సదాలరవి,దాది కృష్ణ. సదాల శీను లను అభినందించారు.

# రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

## నూతన ఎస్సై అమరేందర్ రెడ్డి

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**



రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని కౌడిపల్లి మండల స్థానిక ఎస్ఐ అమరేందర్ రెడ్డి అన్నారు. కౌడిపల్లి కి బదిలీపై వచ్చిన నూతన ఎస్సై అమరేందర్ రెడ్డి, పత్రిక, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, ద్వారా మండల ప్రజలకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ లోబుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో సరైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వాహనాలు నడిపే ముందు వాహనాలకి సంబంధించిన సరైన పత్రాలు వాహన టూల్ బాక్స్ లో వాహనం నడిపే వారి వెంట గాని తప్పనిసరి తీసుకురావాలని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ముందు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు. మైనర్ బాలబాలికలకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. మైనర్ లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని అన్నారు. వాహనాలు ఎట్టి పరిస్థితిలో రాంగ్ రూట్లో నడపరాదని అన్నారు. వాహనాలు నడిపేముందు తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. 2024-2025 సంవత్సరం నాటికి 400 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, రోడ్డు ప్రమాదంలో 25 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 27 మంది గాయపడ్డారని అన్నారు. ఇకనుండి ప్రజలందరూ అజాగ్రత్తగా కాకుండా అప్రమత్తంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడకుండా మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలకు దూరం కాకుండా ఉండాలని వాహనదారులకు మండల ప్రజలకు ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, ద్వారా తెలియజేశారు. అనంతరం నూతన ఎస్సై అమరేందర్ రెడ్డి కి స్థానికులు శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# వంద పడకల ఆసుపత్రిలో ఉదయం రాష్ట్ర కమిషనర్...రాత్రి డి సీ హెచ్ ఎస్ తనిఖీలు...

## విధులకు హాజరుకాని వైద్యులపై చర్యలు తప్పవు

## డిసిహెచ్ఎస్ షరీఫ్

**అందోల్ మేజర్ న్యూస్**



ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో బుధవారం రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ అకాస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. కాగా రాత్రి సుమారు 9 ప్రాంతంలో డిసిహెచ్ఎస్ ప్రభుత్వాసుపత్రిని అకాస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో విధులకు హాజరుకాని వైద్యులపై చర్యలు తీసుకుంటామని, విధులకు హాజరు కాకుండా హాజరు పట్టికలో హాజరైనట్లు అటెండెన్స్ ఎలా వేశారో అంటూ ఆరా తీశారు. తమకు ఇష్టం లేకపోతే ఆసుపత్రిలో విధులు నిర్వహించొద్దంటూ డాక్టర్లకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నియోజకవర్గంలో సమయపాలన పాటించే వైద్యులు కావాలని, ఇష్టం వచ్చినప్పుడు వస్తే కుదరదని ఆయన హెచ్చరించారు. అనంతరం అటెండెన్స్ పట్టికను తన సెల్ఫోన్లో చిత్రకరించారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు..



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేటలోని మార్కండేయ మందిరంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కండేయ మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు జంగం శ్రీనివాస్. మహంకాళి కృష్ణమూర్తి పెంటయ్య అంబటి వెంకటేశం సంగమేశ్వర్. నవీన్. వెంకట రాములు. అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం బాధ్యులు పాల్గొన్నారు..

# గురుకుల దరఖాస్తులు25 వరకు పొడగింపు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**



మెదక్ జిల్లా కొల్చారం మండలం రాష్ట్రంలోని గురుకుల సంక్షేమ పాఠశాల లో విద్యను అభ్యసించే విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియజేయునది గురుకుల పాఠశాలలో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకునే విద్యార్థిని తల్లిదండ్రులకు ఈనెల 21 వరకు గడువు ఉండడంతో మళ్లీ గడువును పెంపొందించడం జరిగింది. ఈనెల 01.25.2026 వరకు గడువు ను పెంచడం జరిగింది కావున విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి అప్లికేషన్లు ఆన్లైన్ ద్వారా చేసుకోవాలి గత నెల 11వ తేదీ నుంచి మొదలైన ప్రక్రియ తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈనెల 25 తేదీ వరకు గడువుని పొడిగించడం జరిగింది ఇప్పటివరకు లక్ష రెండు వేలకు వరకు పైగా అప్లికేషన్లు అందినట్లు అధికారులు తెలిపారు సాంఘిక సంక్షేమ బిసి సాధారణ సంక్షేమ బీసీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ ని ఫిబ్రవరి 22న నిర్వహిస్తారు అని తెలియజేశారు అనంతరం కొల్చారం సర్పంచ్ దేవన్న గారి శేఖర్ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కి శాలువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో కారోబార్ ప్రభాకర్ పాఠశాల ప్రిన్సిపల్ సత్యకుమారి సంగీత స్వర్ణలత రామ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల జగ్గారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నాల్గవ సారి నియమితులైన TGIIC చైర్పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారికి కందుకూరి అనూష కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నిర్మల జగ్గారెడ్డి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా జిల్లా అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం దిశగా ఆమె నాయకత్వం కీలకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



# రైతులు సబ్సిడీ ద్వారా అందుతున్న వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**






నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని వ్యవసాయ శాఖ అధికార కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా రైతులకు పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గానికి మొత్తం వచ్చిన పనిముట్లు 109 అందులో కల్టివేటర్ 21 స్ప్రేయర్లు 77, బ్రష్ కట్టర్ 3, పవర్ విడర్ 1 రోటవేటర్ 4 సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1 స్ట్రైవ్ బ్యాలెర్ 1 నారాయణఖేడ్ నియోజకవర్గానికి రావడం జరిగింది అందుకు ప్రతి ఒక్క రైతు కూడా ఇలాంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ద్వారా వచ్చే పనిముట్లు నాణ్యమైనవి మరియు ఎక్కువ కాలం వాటి పనితనం ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ ఏడి నూతన్ కుమార్ వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రైతులు తదితర ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**





నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని నెహ్రూ నగర్ లో గల ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి 3వ తరగతి విద్యార్థిని వైష్ణవి 4వ తరగతి విగ్నేష్ అనే విద్యార్థిని తన యొక్క ఇంగ్లీషు పుస్తకాన్ని తీసుకొని చదవమని అడగ్గా వైష్ణవి ఎంతో చక్కగా చదవడంతో ఎమ్మెల్యే వైష్ణవి మరియు విగ్నేష్ మెచ్చుకొని విద్యార్థులను అభినందించారు ఇలాగే మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మరియు మీకు చదువు నేర్పిన గురువులకు ముఖ్యంగా మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు దిశా నిర్దేశం ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేశారు, అలాగే విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఉండాలని నాణ్యమైన భోజనాన్ని అంది ఇవ్వాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పాఠశాల ఉపాధ్యాయురాలు మేఘవత్ లత, మాజీ ఎంపిటిసి పండరీ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ, మజీద్ సాయిలు పటేల్, శాతం దత్తు, షారు ఖాన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# జిన్నారం ఉన్నత పాఠశాల హెచ్ఎం మృదుల సస్పెండ్ వేటు

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం మృదుల ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం సస్పెండ్ చేశారు. దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనను చూపించేందుకు విద్యార్థులను తీసుకువెళ్లే సమయంలో అవసరమైన భద్రతా చర్యలు పాటించకపోవడమే సస్పెన్షన్కు కారణమని అధికారులు తెలిపారు. విద్యార్థులను డీసీఎం వాహనంలో ప్రయాణింపజేయడం ద్వారా వారి భద్రతకు ముప్పు కలిగించే పరిస్థితులు ఏర్పడినట్లు విచారణలో తేలిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు విద్యార్థులను తప్పనిసరిగా బస్సుల ద్వారానే తీసుకురావాలని అన్ని పాఠశాలలకు స్పష్టమైన సూచనలు జారీ చేసినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాజకీయ కక్ష్య సాధింపులా..?

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం అన్నారు. హామీలను వెంటనే అమలుచేయాలని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కక్షసాధింపు చర్యలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అవినీతిని ప్రశ్నిస్తే మాజీ మంత్రి హరీష్ రావుపై సిట్ విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం దారుణమని ఇలాంటి పిరికి చర్యలకు బిఆర్ఎస్ పార్టీ ఏమాత్రం భయపడేదిలెదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి గురించి ఎక్కువ ప్రశ్నిస్తూనే ఉంటామని, ఎన్నికల ముందు ఇలాంటి చీప్ ట్రిక్కులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

# నేడు ఉపాధి హామీపై న్యాల్కల్ లో గ్రామసభ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామంలో గురువారం నాడు ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ జ్యోతిలక్ష్మి ప్రవీణ్, ఉప సర్పంచ్ గొల్ల సరోజ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టనున్న కొత్త పనులు గుర్తింపుకై గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలాగే గ్రామంలో రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టేందుకు ఈ గ్రామసభ ఉపయోగపడుతుందన్నారు. అందుకు గ్రామసభలో గ్రామస్తులంతా పాల్గొని గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించుకుందామని వారు తెలిపారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న జంగంపేట, గడ్డపోతారం మాజీ ఉపసర్పంచులు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం,గడ్డపోతారం మున్సిపాలిటీలోనీ మాజీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ ఎన్నికలవేళ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జంగంపేట మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, గడ్డపోతారం మాజీ ఉపసర్పంచ్ బైండ్ల లక్ష్మయ్య, గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బైండ్ల యాదగిరి, ఆయన సతీమణి తదితరులు బుధవారం పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి రాకను స్వాగతిస్తూ కాటా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కాటా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయమన్నారు. పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ జానాబాయి , మాజీ సర్పంచ్ , అశోక్ , నాయకులు శ్రీనివాస్ సంధ్య , ఇంద్రసేన , అర్జున్ , సాయి వర్మ , సందీప్ , రాములు , ఉపేందర్ , కృష్ణమోహన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# "అరైవ్ అలైవ్ - 2026" రోడ్డు భద్రతా అవగాహన

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు దిశా నిర్దేశం

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## :జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**




"అరైవ్ అలైవ్ - 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలలో భాగంగా బుధవారం జహీరాబాద్ పట్టణంలోని ఎన్-కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిచడం జరిగింది. పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యం, బస్ డ్రైవర్లు, పట్టణ యువత, లారీ, ఆటో డ్రైవర్లు సుమారు 3500 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ విద్యార్థులు ట్రాఫిక్ అవగాహనపై ఆటలు, పాటల ద్వారా ఘన స్వాగతం పలికారు. రోడ్డు భద్రతపై సిద్ధార్థ్ విద్యార్థి ఇచ్చిన స్పీచ్ కు ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే "అరైవ్ అలైవ్ 2026" అని అన్నారు. విద్యార్థులే భవిష్యత్తుకు బాధ్యతాయుత పౌరులని, చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పరిమిత వేగంతో వాహనాలు



నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాన్ని నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా ప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనాన్ని నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు దారితీసే అవకాశం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. ఓవర్ స్పీడ్ క్షణిక ఆనందం ఇవ్వవచ్చుగానీ, ప్రాణాపాయానికి దారి తీయవచ్చని పేర్కొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ "అరైవ్ అలైవ్ 2026" సబ్ డివిజన్ పోలీసు సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ తలకే కాకుండా మొత్తం కుటుంబానికి రక్షణ ఇస్తుందని గుర్తు చేశారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహనలో భాగంగా మహిళా కానిస్టేబుల్ వనజ ట్రాఫిక్ నియమాలను ప్రతిబింబించేలా అందమైన రంగురంగుల ముగ్గులను రూపొందించి, ట్రాఫిక్ నియమాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించిదని వనజను జిల్లా ఎస్పీ అభినందించి, సత్కరించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, సి.డి.పి.ఓ సుశీల, డిఎస్పీ సైదా నాయక్, ఎం.ఆర్.ఓ. ధశరత్, ఆర్డీఓ దేవజీ నాయక్, మోటార్ వెహికల్ వెంకటయ్య, ఐ.సి.డి.ఎస్ , డి.డి.పి.ఓ, మహిళా సంఘాలు, ప్రాజెక్ట్ మేనేజర్స్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, యువత, సబ్ డివిజన్ పోలీసు అధికారులు సిబ్బంది స్కూల్, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం దండుగా కాదు.. పండుగ కావాలి

## రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ పరికరాల పంపిణీ

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:**



వ్యవసాయం దండుగా కాకుండా పండుగలా కావాలని, అందుకు ప్రజాప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ పరికరాలను అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి , జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన న్యాల్కల్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 39మంది లబ్దిదారులకు గాను బుధవారం 30మందికి స్ప్రేయర్లను ఎమ్మార్వో ప్రభులు, ఎంపీడీఓ షగుఫ్తా ఇఫత్, ఏవో అభినాష్ వర్మతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఒక రైతుకైనా వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారా అని వారు ప్రశ్నించారు. కాని ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పథకా లను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మిగతా 9మంది లబ్దిదారులకు గురువారం నాడు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, ఆంజనేయులు, ఏఈఓ సాయిలు హీనా, మాధవి తదిరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం నాడు మునిపల్లి రైతు వేదిక లో ఎమ్మార్వో రంగారావుతో కలిసి రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ కచోరి రావు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రుద్ర గాయత్రి క్రిష్ణ, బుడ్డ మల్లేశం , సౌంధర్య నరేందర్ గౌడ్, వీరేశం , కాంగ్రెస్ నాయకులు వెంకటలక్ష్మారెడ్డి, నరేందర్ గౌడ్, రుద్ర కృష్ణ ,వెంకట్రాములు, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ

**- 12వ వార్డు అభ్యర్థి బండ్లస్వామి ని గెలిపించండి**

**- ప్రజల తరఫున పోరాడుతున్న సిపిఎం పార్టీ**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2026 ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఐదు వార్డులో పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు. మొదటి దఫాగా 12వ వార్డు అభ్యర్థిగా బండ్ల స్వామిని ప్రకటించడం జరిగింది అని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఎం పార్టీ గా ఇళ్ల స్థలాలు,సిసి రోడ్లు, మున్సిపల్ అనేక రకాల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్మికులు, రైతులు,ఉద్యోగుల, మహిళల,సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మల్లన్న సాగర్ భూసేకరణ సమయంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి 15 రోజుల పాటు గ్రామాలలో పర్యటించి ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, నష్టపరిహారం పెంచాలని ఆందోళన చేయడం జరిగిందని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు గ్రామాల ప్రజల కోసం 14 రోజులపాటు జైలు శిక్ష అనుభవించడం జరిగిందని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలందరికీ ప్యాకేజీలు ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని, ఇల్లు, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాలని అనేక దఫాలుగా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజల తరపున పోరాడే సిపిఎం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. బండ్ల స్వామి కార్మికునిగా ఉద్యోగం నిర్వహించుకుంటూ ప్రజల కోసం గత 25 సంవత్సరాలుగా పేదలు, రైతుల పక్షాన పోరాటం నిర్వహించడం జరుగుతుందని 12వ వార్డులో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగారెడ్డి, హమ్మద్ బాయ్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

